
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
శనివారం 16 ఆగస్టు 2025




బోనాలతో బాలికలు


విద్యార్థినుల నృత్యం


సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తూ..

ఉద్యోగ, ఉపాధికి పెద్దపీట!





ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

- కలెక్టరేట్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు
- జాతీయ జెండా ఆవిష్కరణ
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసలు
- ఆకట్టుకున్న స్టాల్స్‌, శకటాలు

రంగారెడ్డి అర్బన్‌, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత ఉద్యోగ, ఉపాధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని తెలిపారు. అన్నదాతల సంక్షేమానికి లక్షా 13వేల కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్‌-1లో 15, గ్రూప్‌-2లో 18, గ్రూప్‌-3లో 26 కులాలను చేర్చామన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి జిల్లాలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు నుంచి 70,336 మందికి శస్త్ర చికిత్సలు అందించగా

మిగతా 8వ పేజీలో...

పంద్రాగస్టు వేడుకలను శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన కలెక్టర్‌ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన, స్టాల్స్‌ ఆకట్టుకున్నాయి. అలాగే జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 192 మంది ఉద్యోగ సిబ్బంది ప్రశంసా పత్రాలను అందజేశారు.

జెండా వందనం చేస్తున్న వేం నరేందర్‌రెడ్డి, కలెక్టర్‌, ఎమ్మెల్యేలు


వేడుకల్లో పోలీసులు

దేశభక్తి.. దైవభక్తి!


శివుడికి జాతీయ జెండాతో అలంకరణ

షాద్‌నగర్‌ అర్బన్‌, : స్వాతంత్ర్య వేడుకలను శివుడి ఆధ్వర్యంలో జరుపుకొని ఓ పూజారి తన దేశభక్తిని చాటుకున్నారు. షాద్‌నగర్‌కు చెందిన భానుశర్మ అనే పూజారి ఫరూఖ్‌నగర్‌ మండలంలోని కిషన్‌నగర్‌ గ్రామ శివాంజనేయస్వామి ఆలయంలోని శివలింగానికి జాతీయ జెండాను అలంకరించి పూజలు చేశారు. ప్రతీరోజు శివలింగానికి పూలు, పండ్లతో అభిషేకాలు చేసే పూజారి పంద్రాగస్టు రోజు జాతీయ జెండా అలకరించి పూజలు చేయడంపై పలువురు ప్రశంసిస్తున్నారు.

ఇంకెన్నాళ్లు?

డబుల్‌ బెడ్‌రూమ్‌ ఇళ్ల కోసం ఎదురుచూపు


షాద్‌నగర్‌ పట్టణంలోని డబుల్‌ బెడ్‌రూమ్‌ ఇళ్లు

- కనీస సౌకర్యాలు లేక పంపిణీకి బ్రేక్‌
- వసతుల కోసం మంజూరైన నిధులు అప్పుల ఖాతాల్లోకి..
- మళ్లీ మొదటికి వచ్చిన సమస్య

షాద్‌నగర్‌, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నాలుగేళ్ల క్రితం జరిగిన నిర్మాణాలు.. అస్తవ్యస్తంగా మారిన కిటికీలు, తలుపులు.. కనిపించని సదుపాయాలు.. వీటన్నింటినీ పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రస్తుత ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి నిధులు కాస్త అప్పుల ఖాతాల్లోకి వెళ్లిపోయాయి. షాద్‌నగర్‌ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్‌ బెడ్‌రూమ్‌ల పరిస్థితి ఇది. వివరాల్లోకి వెళ్తే.. 2018లో రూ.85.68 కోట్ల అంచనాతో గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వ హయాంలో షాద్‌నగర్‌ నియోజకవర్గానికి 1720 డబుల్‌ బెడ్‌రూమ్‌ల ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 1300 ఇళ్లను షాద్‌నగర్‌ పట్టణానికి మంజూరు చేశారు. 2021 నాటికి నిర్మాణాలు పూర్తిచేశారు. 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి మంత్రి కేటీఆర్‌ షాద్‌నగర్‌ పట్టణంలోని

మిగతా 8వ పేజీలో...

నిధులు ఏమయ్యాయంటే..

బీఆర్‌ఎస్‌ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్‌ బెడ్‌రూమ్‌ ఇళ్లకు సంబంధించిన కాంట్రాక్టర్లకు పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయలేదు. దీంతో వారు డబ్బుల కోసం ఆయా శాఖల అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈలోపే షాద్‌నగర్‌ పట్టణంలోని డబుల్‌ బెడ్‌రూమ్‌ ఇళ్ల మరమ్మతుల కోసం మంజూరైన రూ.7కోట్ల నిధులను ఆయా శాఖాధికారులు సదరు కాంట్రాక్టర్లకు చెల్లించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఖంగు తిన్నారు. తిరిగి తమకు రూ. 7కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేయడం గమనార్హం.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

ఫొటోలు 7వ పేజీలో...

నేడు చేవెళ్లకు మంత్రుల రాక

చేవెళ్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, అడ్లూరు లక్ష్మణ్‌ నేడు (శనివారం) చేవెళ్లలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్‌ పార్టీ పట్టణ అధ్యక్షుడు బుయ్యాని శ్రీనివాస్‌గౌడ్‌ తెలిపారు. పట్టణంలో రూ. కోటి 30 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం, అలాగే ముడిమ్యాల్‌ గ్రామం నుంచి మల్కాపూర్‌ గ్రామం వరకు రూ. 3 కోట్ల 35 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్‌ పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య హాజరవుతారని తెలిపారు.

కంటైనర్లలో పశువుల అక్రమ తరలింపు

నలుగురిపై కేసు, వాహనాల స్వాధీనం


కంటైనర్లలో ఉన్న పశువులు

కొందుర్గు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రహస్యంగా పశువులను తరలిస్తున్న వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసిన ఘటన కొందుర్గు మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రవీందర్‌నాయక్‌ కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌ నుంచి కొందుర్గు మీదుగా రెండు వాహనాల్లో పశువులను తరలిస్తున్నారన్న సమాచారంతో షాద్‌నగర్‌ వెళ్లే రోడ్డుపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఏపీ రిజిస్ట్రేషన్‌ గల రెండు భారీ కంటైనర్లను ఆపి పరిశీలించగా ఒక కంటైనర్‌లో 50 పశువులు, మరో వాహనంలో 40పశువులు ఉన్నట్లు గుర్తించారు. డ్రైవర్లు, క్లీనర్లను విచారించగా ఏలూరు జిల్లా నుంచి హైదరాబాద్‌లోని బహద్దూర్‌పురకు పశువులను తరలిస్తున్నట్లు తెలిపారు. పశువుల కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వాహనాల డ్రైవర్లు సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన ఎర్రోళ్ల సునీల్‌(42), వికారాబాద్‌ జిల్లా తాండూరుకు చెందిన అతీఫ్‌ఖాన్‌(34), క్లీనర్లు మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన శంకర్‌(38), షాద్‌నగర్‌ నియోజకవర్గం కేశంపేట మండలం నిడుదవెల్లి గ్రామానికి చెందిన మహ్మద్‌ ఇతిషా మొద్దీన్‌(28)లపై క్రూయాల్టీ యానిమల్‌ యాక్ట్‌ కింద కేసు నమోదు చేసి పశువులను గోశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.


ఇబ్రహీంపల్లిలో పత్తి పంటలో వర్షపు నీరు

చేవెళ్ల డివిజన్‌లో భారీ వర్షం


చేవెళ్లలో మొక్కజొన్న పంటలో...

చేవెళ్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : బంగాళ ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా చేవెళ్ల డివిజన్‌లో వర్షాలు దంచికొడుతున్నాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలతో చేవెళ్ల మండలంలో వాగులు, చెక్‌డ్యాంలు, కుంటలు నిండుకుండలను తలిపిస్తున్నాయి. పంటపొలాల్లో వర్షం నీరు నిలవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు పాడవుతాయని వర్షపు నీటిని తొలగిస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి

కాంగ్రెస్‌ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌

షాద్‌నగర్‌ అర్బన్‌, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్‌ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ పిలుపునిచ్చారు. షాద్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు జి. బాల్‌రాజ్‌గౌడ్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం కాంగ్రెస్‌ సమన్వయం కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామ స్థాయిలో సైతం కార్యకర్తలు సమావేశాలను ఏర్పాటు చేసుకుని ఏ రిజర్వేషన్‌ వచ్చినా పోటీలో నిలిపే వారి పేర్లను సిద్ధం చేయాలని సూచించారు. కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసే వారు పార్టీకి అంకితబావమై పనిచేస్తూ, ప్రజాభిమానం చూరగొన్నవారై ఉండాలని తెలిపారు. బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్‌ సొంత గ్రామమైన ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామ సర్పంచ్‌ స్థానాన్ని సైతం కాంగ్రెస్‌ పార్టీ గెలుపొంది తీరుతుందని సవాల్‌ చేశారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ పార్టీ ఇచ్చిన వాగ్ధానాలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుండటంతో స్థానిక ఎన్నికల్లో సానుకూల వాతావరణం నెలకొందన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ ఎం. శ్యాంసుందర్‌రెడ్డి, మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మన్‌ బాబర్‌, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు జి. బాల్‌రాజ్‌గౌడ్‌, పి.జగదీశ్వర్‌, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు తాండ్ర విశాల, సింగిల్‌విండో చైర్మన్‌ చిట్టెం దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పూజలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, భక్తులు

వేంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు

షాద్‌నగర్‌ అర్బన్‌, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌ పట్టణానికి ముఖద్వారంగా వెలిసిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మహాకుంభ ప్రోక్షణ, పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో వేద పండితులు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆలయంలో వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి 25 సంవత్సరాలు అవుతున్నందున ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పలబట్ల బాల్‌రాజ్‌గుప్తా, పరిగి వెంకటసాయిశ్వర్‌రెడ్డి, గందం ఆనంద్‌, లింగారం కుమార్‌గౌడ్‌, ఒగ్గు కిషోర్‌, కానుగు రాంభూపాల్‌, కానుగు అంతయ్య, ప్రతాప్‌రెడ్డి, కృష్ణయ్య, నర్సింహులుగుప్తా, బాల్‌రాజ్‌, కొత్త రాజు, మధు, తోకల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కళతప్పిన జెండా పండగ

విద్యార్థులు లేక బోసిపోయిన పాఠశాలలు
జెండా ఎగురవేసిన ఉపాధ్యాయులు

బషీరాబాద్/మొయినాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆయా పాఠశాలల్లో జెండా పండుగ కళ తప్పింది. విద్యార్థులు రాకపోవడంతో పాఠశాలల్లో సందడి కనిపించలేదు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై జెండా ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రభాతభేరీ, ర్యాలీలు వంటివి చేపట్టలేదు. క్రీడాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం వంటివి లేక పాఠశాలలు బోసిపోయాయి. విద్యార్థులు లేకుండా జెండా పండుగ జరుపుకోవడం ఇదే మొదటిసారి అంటూ రెడ్డి ఘణాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు వాపోయారు.


రెడ్డి ఘణాపూర్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో ఉపాధ్యాయులు

మొయినాబాద్‌లో ఎగరని జెండా

దేశమంతా స్వాతంత్ర్య వేడులను పురస్కరించుకొని శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా మొయినాబాద్ వార్డు కార్యాలయాల్లో మాత్రం త్రివర్ణ పతాకం రెపరెపలాడలేదు. ఈ ఏడాది జనవరిలో మొయినాబాద్ మున్సిపాలిటీగా అవతరించింది. మొయినాబాద్, చిలుకూరు, పెద్దమంగళారం, అప్పోజిగూడ, హిమాయత్‌నగర్, ఎన్కేపల్లి, అజీజ్‌నగర్, ముర్తుజగూడ, సురంగల్ పంచాయతీలు మున్సిపల్‌లో విలీనమయ్యాయి. దీంతో ప్రస్తుతం పంచాయతీ కార్యాలయాలను వార్డు ఆఫీసులుగా మార్చారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వార్డు కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేయకపోవడంతో చిలుకూరు గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ కాజామొయిజుద్దీన్‌ను నిలదీశారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లలో సమస్యలు పరిష్కరిస్తాం

చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్‌లోని డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద శుక్రవారం జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేటాయించిన ఇళ్లలో లబ్ధిదారులు ఉండాలని సూచించారు. ఆర్వో వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేసి తాగు నీటి సౌకర్యం కల్పిస్తానన్నారు. రోడ్డు సౌకర్యం బాగా లేదని, విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చాయని, బస్‌స్టాప్ ఏర్పాటు చేయించాలని, భవనాలపై వర్షపునీరు నిలవడంతో గోడలు పాడవుతున్నాయని లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ యోగేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రమోహన్, నాయకులు గోపాల్‌రెడ్డి ఉన్నారు.


డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

వైభవంగా ఆలయ ప్రారంభోత్సవం


పూజల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దేముల్ తండాలో శుక్రవారం శ్రీవీరాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు స్పీకర్, ఎమ్మెల్యేలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మల్కోడ్ రమేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్‌చారి, నాయకులు గాజుల మాధవి, శోభారాణి, తారాబాయి, డీవై నర్సింహులు పాల్గొన్నారు.

స్వదేశీ ఉత్పత్తులను వాడాలి

వికారాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధికి స్వదేశీ ఉత్పత్తులను వాడాలని, స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని భృంగీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వదేశీ జాగరణ మంచ్ స్వదేశీ, విదేశీ ఉత్పత్తుల జాబితా కరపత్రం విడుదల చేశారు. స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ మహేందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి, భృంగీ కళాశాల డైరెక్టర్ శివప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ వెంకట్ యాదవ్, పూడూరు మండల కన్వీనర్ ప్రేమ్‌కుమార్, హన్సేన్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యతా ఫౌండేషన్ సేవలను విస్తరిస్తాం

ఆమనగల్లు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో ఐక్యతా ఫౌండేషన్ సేవలు విస్తరిస్తామని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్లు, కడ్తాల్, కల్వకుర్తి మండలాల్లో పర్యటించారు. తర్నికల్ తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన తాగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి కల్పనే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమన్నారు. గాంధీనగర్ మైసమ్మ ఆలయంలో పూజలు చేశారు. మాజీ ఎంపీటీసీ పవన్‌కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోమ్లనాయక్, నాయకులు రాజు, దీప్లా, గోపాల్, వినోద్, గణేశ్, తులసీరామ్, ప్రవీణ్, వినోద్, ఆనంద్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రాజేందర్, రాఘవేందర్, కృష్ణయ్య, సాయికిశోర్ పాల్గొన్నారు.


నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాఘవేందర్ రెడ్డి

బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



షాబాద్‌లో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

షాబాద్/చేవెళ్ల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): షాబాద్, చేవెళ్ల మండల కేంద్రాల్లో శుక్రవారం బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు మద్దూరి మాణయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి దాదె హరీష్, బీజేవైఎం మండలాధ్యక్షుడు మహేష్, చేవెళ్లలో బీజేపీ చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

కడ్తాల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని కోరారు. శుక్రవారం కడ్తాల మండలంలోని వాసుదేవ్‌పూర్, మక్త మాదారం గ్రామాల్లో పర్యటించారు. సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. వాసుదేవ్‌పూర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన సక్రియ నాయక్, మక్తమాదారంలో ట్రాక్టర్ పైనుంచి పడి మృతి చెందిన కృష్ణయ్య కుటుంబాలను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కృష్ణయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

ఉమ్మడి జిల్లాలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందించారు. రంగారెడ్డి జిల్లాలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, వికారాబాద్ జిల్లాలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఈ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, స్వాతంత్ర్య సమరయోధులు, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి





వికారాబాద్





వికారాబాద్ కలెక్టరేట్‌లో విద్యార్థినుల నృత్యం



మేడ్చల్







స్వాతంత్ర్య సమరయోధురాలికి సన్మానం



ఫొటోలను తిలకిస్తున్న కలెక్టర్ మను చౌదరి

19న వికారాబాద్‌కు రాంచందర్‌రావు

వికారాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వికారాబాద్ జిల్లా పర్యటన ఈనెల 19న ఖరారైంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా భారీగా స్వాగత ఏర్పాట్లు చేసేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. మంగళవారం రామచందర్‌రావు కార్యకర్తలతో సమావేశం కానున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పార్టీలో అంతర్గత విబేధాలపై చర్చించనున్నట్లు సమాచారం.

ఆలయాభివృద్ధికి దాతలు ముందుకురావాలి



వెండి దీపాంతాలు అందజేస్తున్న మోహన్‌లాల్

కీసర, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ కోరారు. కీసర గ్రామానికి చెందిన మోహన్‌లాల్ చౌదరి తన పెద్ద కూమారుడు వినోద్ జ్ఞాపకార్థం దాదాపు రూ.2.50 లక్షల విలువైన వెండి దీపాంతాలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయ మహా మండపంలో మోహన్‌లాల్ కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్‌కు దీపంతలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో సుధాకర్ రెడ్డి, ప్రధాన అర్చకుడు బలరాం శర్మ పాల్గొన్నారు.

ధారూరు వినాయక ఉత్సవ కమిటీ

ధారూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ధారూరు గ్రామ పంచాయతీ వద్ద వినాయక ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా లింగంపల్లి అశోక్, గౌరవ అధ్యక్షుడిగా బుజ్జయ్యగౌడ్, శివానందం, ప్రధాన కార్యదర్శిగా గోవింద్ రాజ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా రఘుగౌడ్, రవీందర్‌గౌడ్, కోశాధికారిగా శశాంక్, కార్యదర్శులుగా పి.మహేశ్, కుమ్మరి రాము, వెంకట్, శ్రీని, గిరిగౌడ్, కృష్ణ, వెంకట్, లక్ష్మయ్య, సభ్యులుగా మల్లేశం, శేఖర్, సాయికుమార్, రాము గౌడ్, మహేష్, శివకుమార్, ప్రవీణ్, జి.శివకుమార్‌లను ఎన్నుకున్నారు.

మిత్రుల ఆర్థిక సాయం

బొంరాస్‌పేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 2వ తేదీన పరిగి దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు వెంకటయ్య, లక్ష్మి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. 2003-2004 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు శుక్రవారం వెంకటయ్య కుటుంబానికి రూ.51,200 ఆర్థిక సాయం అందజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

కోట్‌పల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం లభిస్తుందని డాక్టర్ స్వామిదాస్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోట్‌పల్లి మెడిస్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి మొదటి బహుమతి నాసన్‌పల్లి రూ.5వేలు, రెండో బహుమతి రూ.2,500 క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కొట్టుకుపోయిన జుంటివాగు చెక్‌డ్యాం వింగ్‌వాల్.. ఆందోళనలో అన్నదాతలు



వృథాగా పోతున్న నీరు

బషీరాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బషీరాబాద్-తాండూరు ప్రధాన రోడ్డు మార్గంలోని జుంటివాగు చెక్‌డ్యాం వింగ్‌వాల్ వరద ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయింది. భారీ వర్షాలకు వరద ఉధృతి పెరిగి వింగ్‌వాల్ కుప్పకూలిపోవడంతో చెక్‌డ్యాంకు ప్రమాదం పొంచి ఉందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఈ చెక్‌డ్యాం కూడి వైపు వింగ్‌వాల్ వరద నీటి ఉధృతికి పూర్తిగా కూలిపోవడంతోపాటు భారీగా కోతకు గురైంది. దీంతో నీరంతా ఖాళీ అవుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వింగ్‌వాల్‌కు మరమ్మతులు చేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను గుర్తించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

18న ఆమనగల్లు బంద్

ఆమనగల్లు పట్టణ వ్యాపారుల పిలుపు

'మార్వాడీ గోబ్యాక్' అంటూ కరపత్రాలు

ఆమనగల్లు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మార్వాడీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో వ్యాపారస్తులు ఏకమయ్యారు. ఈ నెల 18న ఆమనగల్లు పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. మన ప్రాంతం.. మన వ్యాపారం పేరిట కిరాణా, వర్తక, వస్త్ర, స్వర్ణకార సంఘాల వ్యాపారులందరూ ఆందోళనకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే ఆయా సంఘాల వ్యాపారులు సన్నాహక సమావేశం నిర్వహించారు. కొత్తవారు రాకుండా చూసుకోవాలని ప్రస్తుతం కిరాణా, హర్డ్‌వేర్, జువెల్లరీ దుకాణాలు నిర్వహిస్తున్న మార్వాడీ వ్యాపారులకు సూచించారు. తమ ఆదేశాలను ఖాతరు చేయకపోతే పోరుబాట పడుతామన్నారు. మార్వాడీ దుకాణాల్లో కార్మికులను కూడా తమ వారినే పెట్టుకోవడంతో స్థానిక యువత ఉపాధి కోల్పోతున్నారని ఆరోపించారు. మార్వాడీ వ్యాపారులు గోబ్యాక్ అంటూ పెద్ద ఎత్తున కరపత్రాలు ముద్రించి శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఆమనగల్లులో మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా స్థానిక వ్యాపారులు పోరుబాటకు సిద్ధమైన అంశం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు తెరలేపుతుంది.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



వాహనదారులతో మాట్లాడుతున్న సీఐ నగేశ్

బషీరాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తాండూరు రూరల్ సీఐ నాగేశ్ హెచ్చరించారు. బషీరాబాద్-తాండూరు రోడ్డు మార్గంలోని ఎక్మైపల్లిగేటు వద్ద శుక్రవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

కందుకూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మద్యం, గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని కందుకూరు సీఐ సీతారాం సూచించారు. శుక్రవారం ఏఎంసీ డైరెక్టర్ కె.విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సరస్వతిగూడలో నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ పాల్గొని మాట్లాడారు. యువకులు, గ్రామస్తులతో డ్రగ్స్, గంజాయి, మద్యం వాడమని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామస్తులు శ్రీనివాస్, బి.యాదయ్య, కె.వినోద్, వంశీ, మహేందర్, మల్లేష్, జి.జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పొల్కంపల్లిలో పంట పొలాలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పొల్కంపల్లి, మాదారం, రంగాపూర్, బసిరెడ్డిపల్లి, నజీరాబాద్ తదితర గ్రామాల్లో పంటపొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. అలాగే భూకంపం సంభవించిన బసిరెడ్డిపల్లి, రంగాపూర్, న్యామత్‌నగర్, నజీరాబాద్‌తండాలను సందర్శించారు. భూకంపకం గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, అంజనేయులు, బి.ప్రవీణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు, సైనికులు దేశానికి రెండు కళ్లు

బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

మొయినాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): దేశానికి అన్నం పెట్టే రైతులు, సరిహద్దులో దేశానికి రక్షణ కల్పించే సైనికులు భారతమాతకు రెండు కళ్లు అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని చందానగర్‌లోని వ్యవసాయ క్షేత్రాల్లో రైతులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రైతుల సంక్షేమానికి అనేక కర్యాక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరిపల్లి అంజయ్య యాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోరా నరసింహారెడ్డి, దిశా కమిటీ సభ్యుడు ప్రభార్ రెడి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి



మాట్లాడుతున్న అమరవాది లక్ష్మీనారాయణగుప్తా

తాండూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణగుప్తా అన్నారు. శుక్రవారం తాండూరులో నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్యవైశ్య రాజకీయ, ఆత్మీయ చైతన్య సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. పార్టీ ఏదైనా వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ కల్వ సుజాత మాట్లాడుతూ ఆర్య వైశ్య మహిళలు రాజకీయాల్లోకి రావాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ కన్వీనర్స్ తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా, చిగుర్లపల్లి రమేష్‌గుప్తా, కోకన్వీనర్లు నందారం ప్రశాంత్‌గుప్తా, కుంచం మురళీధర్ గుప్తా, వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కట్కం శివకుమార్‌గుప్తా, విశ్వనాథం సత్యనారాయణ గుప్తా, కోత్రిక విజయలక్ష్మి, తాటికొండ స్వప్న పరిమళ్, చిగురళ్లపల్లి మంజుల, బద్రీనాథ్, లక్ష్మణ్‌గుప్తా, సాహ్రా శ్రీలత, మంకాల రాఘవేందర్, ఎదిరె కృష్ణ, వేముల కిరణ్, కట్ట రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధికి పెద్దపీట!

(ఐదో పేజీ తరువాయి)

ఇందుకు గాను రూ.177.86 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2024-25లో 863 మంది రైతు మరణాలు నమోదు కాగా రైతు బీమా పథకం ద్వారా సుమారు రూ.43 కోట్లు నామినీల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు.

300 అడుగుల వెడల్పుతో రేడియల్ రోడ్స్.

ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లను అనుసంధానించడానికి వివిధ ప్రాంతాలలో రేడియల్ రోడ్లను నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగా మన జిల్లాలో మొట్ట మొదటిగా 300 అడుగుల వెడల్పుతో రేడియల్ రోడ్‌ను 4 వేల కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబడుతుందని తెలిపారు. ఈ కొత్త గ్రీన్ ఫీల్డ్ రోడ్డు రావిర్యాల ఓఆర్ఆర్ ఇంటర్ ఛేంజ్ నుండి ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామం మధ్య 41.5 కిలోమీటర్లతో నిర్మించబడుతుందని, ఈ రోడ్డు హైదరాబాద్ మహా నగరంతో పాటు ఫ్యూచర్ సిటీ మధ్య ప్రాంతీయ కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరుస్తూ, నగరంలోని వివిధ పారిశ్రామిక జోన్ల మధ్య వేగవంతమైన మరియు సురక్షితమైన ప్రయాణానికి మార్గం సుగమం చేస్తుందని తెలిపారు.

మూడు దశల్లో మూసీ ప్రాంత అభివృద్ధి

మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి రెండు దశల్లో ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించించినట్లు తెలిపారు. మొదటి దశలో మూసీ ప్రవహిస్తున్న ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. రెండో దశలో మూసీ నదికి అటూ ఇటూ 50 మీటర్ల పరిధిలోని బఫర్‌జోన్ ప్రాంతాన్ని అభివృద్ధిచేయడం జరుగుతుందని, చెక్‌డ్యాంల నిర్మాణం, బోటింగ్ ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టిపెట్టిందన్నారు.

జిల్లాలో 17,440 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ.49.62 కోట్లు లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 30,936 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది. కొత్త కుటుంబ సభ్యులను చేర్చడం ద్వారా మొత్తంగా 1,92,228 మంది కొత్తగా రేషన్ కు అర్హత పొందినట్లు తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద జిల్లాలో వానాకాలం సీజన్‌కుగాను ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున 2,82,850 మంది రైతులకు సుమారు రూ.323 కోట్లను వారి ఖాతాలలో జమ చేసినట్లు చెప్పారు. నాలుగు విడతలలో జిల్లాలోని 1.26 లక్షల మంది రైతులకు రూ.769.53 కోట్లను రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టంకింద జిల్లాలో 22,145 అర్జీలు రాగా మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ద్వారా త్వరితగతిన రైతులకు సత్వర పరిష్కార దిశగా అర్జీలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 936 చౌక ధరల దుకాణముల ద్వారా ప్రతి నెల దాదాపు 6 లక్షల కుటుంబాలకు మరియు స్కూల్స్, హాస్టల్స్, అంగన్వాడీ సెంటర్లలో విద్యను అభ్యసిస్తున్న 1.06 లక్షల మంది విద్యార్థులకు ప్రతి నెలా 16,190 మెట్రిక్ టన్నుల బియ్యంను సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో 2024-25 యాసంగి సీజన్ లో 32 కొనుగోలు కేంద్రాల ద్వారా 5,019 మంది రైతుల నుండి 25,467 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసి రూ. 59.08 కోట్లను రైతుల ఖాతాలలో నేరుగా జమ చేసినట్లుచెప్పారు. తెలంగాణ రైజింగ్ -2047 లక్ష్యంలో భాగంగా పరిశ్రమల యొక్క కొత్త అవసరాలకు అనుగుణంగా వృత్తి విద్యా కోర్సుల్లో విద్యనభ్యసించే విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కందుకూర్ మండలంలోని పంజగూడలో ఏటీసీ నిర్మాణం పూర్తి కాగా ఫరూక్ నగర్ మండలంలోని మొగిలి గిద్ద లో ఏటీసీ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో 152 చిన్న తరహా క్వారీ లీజులు మంజూరు చేయడమైందని, వీటి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో జులై మాసం వరకు ప్రభుత్వానికి రూ.55.60 కోట్ల ఆదాయాన్ని సమకూర్చడమైందని ఆయన అన్నారు.

ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏవో సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

79వ స్వాతంత్ర్య దిన వేడుకలు జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఊరూవాడా త్రివర్ణశోభితం సంతరించుకుంది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, పార్టీల కార్యాలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయగీతం ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.



కడ్తాల : స్వాతంత్ర్య వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఇబ్రహీంపట్నం : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగరవేసి జాతీయగీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



కందుకూరు : ఆర్డీవో కార్యాలయం ఎదుట జెండావిష్కరణలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో సరిత



చేవెళ్ల : ఆలూర్ సొసైటీ బ్యాంకు వద్ద జెండాకు వందం చేస్తున్న ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ కృష్ణారెడ్డి



షాద్‌నగర్ : ఎంపీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాబాద్ : జెండావిష్కరణలో ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి



శంషాబాద్ : ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం ఎదుట జెండా ఎగురవేసిన రిటైర్డ్ ఉద్యోగులు



షాద్‌నగర్ : బీఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఆదిభట్ల : జెండాను ఆవిష్కరించిన సీఐ రవికుమార్



కొత్తూర్ : మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో చైర్‌పర్సన్ లావణ్య తదితరులు



ఆమనగల్లు : దేశ నేతల వేషధారణలో విద్యార్థులు



ఇబ్రహీంపట్నం : జెండా ఎగురవేస్తున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేస్తున్న ఆచారి

ఆమనగల్లు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి అన్నారు. ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించి కనీస వేతనాలు అందించాలని కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు స్థానిక ప్రజ్ఞ స్కూల్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆచారి ముఖ్య అతిథిగా హాజరై మాజీ జడ్పీటీసీ హరిప్రసాద్, ఎంపీపీ లలితవెంకటయ్యలతో కలిసి దుస్తులు పంపిణీ చేశారు. నాయకులు నర్సింహ, విజయ్‌కృష్ణ, చెన్న కేశవులు, పాషా, ప్రజ్ఞ స్కూల్ చైర్మన్ వెంకటయ్య, నిర్వాహకులున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

శంషాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రైతుసేవా సహకార సంఘాల పాలకవర్గం గడువును తెలంగాణ ప్రభుత్వం 6 నెలల పాటు పెంచినందుకు కృతజ్ఞతగా శంషాబాద్ రైతుసేవా సహకార సంఘం సభ్యులు ఛైర్మన్ ముద్దం మల్లారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎంకు రైతులంటే ఎంతో ఇష్టమని, రేవంత్‌రెడ్డితో పాటు ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ ఆర్.గణేశ్‌గుప్తా, మహేందర్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, సంజయ్‌యాదవ్, జ్ఞానేశ్వర్‌యాదవ్, రంగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, సత్తయ్య, రాచమల్ల దాసు, సంజయ్‌యాదవ్, అజయ్, శ్రీధర్, అర్జున్, మోహన్, పిలోమెన్‌రాజు, వెంకటేష్, రాంరెడ్డి పాల్గొన్నారు.



(ఐదో పేజీ తరువాయి)

ఇంకెన్నాళ్లు?

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి 10మంది లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. మిగతా ఇళ్లను ఎన్నికల తర్వాత అర్హులైనవారికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత శాసనసభ ఎన్నికలు రావడం, బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. ఆ తరువాత లబ్ధిదారుల ఎంపిక విషయంలో అవకతవకలు జరిగాయని, కేవలం బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉండేవారికి మాత్రమే ఇళ్లను కేటాయించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. దీంతో ఎంపికైన లబ్ధిదారుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి బ్రేక్ పడింది. అనర్హులను జాబితా నుంచి తొలగించి అర్హులకు మాత్రమే ఇళ్లు దక్కేలా చర్యలు చేపట్టి అనర్హులను జాబితా నుంచి తొలగించారు. అయితే, గతంలో ఇళ్లు మంజూరైనవారు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. వారికి మంజూరైన ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని ఆయనపై ఒత్తిడి తెచ్చారు. అయితే, డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన ప్రాంతంలో సరైన సదుపాయాలు లేకపోవడంతో లబ్ధిదారులకు అందించలేకపోయారు.

పూర్తి స్థాయిలో పరిశీలన

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే వీర్లపల్లి పరిశీలించి కనీస సౌకర్యాలు కల్పించాలని అప్పటి కలెక్టర్ శశాంకను కోరారు. దాంతో 2024 సెప్టెంబర్ 24న కలెక్టర్ షాద్‌నగర్‌లో నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. అక్కడ విద్యు త్, తాగునీటి సౌకర్యం, రోడ్ల నిర్మాణానికి ఏర్పాటు చేయడానికి రూ.7కోట్లు మంజూరు చేయాలని క లెక్టర్‌కు ఎమ్మెల్యే ప్రతిపాదనలు అందజేశారు. ఆ తరువాత వాటిని కలెక్టర్ ప్రభుత్వానికి నివే దించారు. ప్రభుత్వం కూడా స్పందించి నిధులను మంజూరు చేయాలని గృహనిర్మాణ శాఖ ఆదే శాలు జారీ చేయడంతో రూ.7కోట్లు విడుదల చేశారు.

నిధుల గోల్‌మాల్ వాస్తవమే..



డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాల కోసం మంజూరైన నిధులను ఆయా శాఖాధికారులు కాంట్రాక్టర్లకు చెల్లించడం వాస్తవమే. కానీ తాను మంజూరు చేయించిన నిధులను తనకు తెలియకుండా నిధులను గోల్‌మాల్ చేయడం బాధాకరం. ఏది ఏమైనప్పటికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే లబ్ధిదారులకు అందజేస్తాం. ఈ విషయంలో లబ్ధిదారులు సహకరించాలి.

- వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే

ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం



చేవెళ్ల : విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

చేవెళ్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తంగడ్‌పల్లిలో నూతనంగా నిర్మించిన అభయంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ పతిష్ఠ మహోత్సవం కనుల పండువగా కొనసాగుతోంది. శుక్రవారం వేద పండితులు, అర్చకుల మంత్రోచ్చరణల మధ్య స్వామి ఆలయ ప్రతిష్ఠ, పోచమ్మ తల్లి, నాగబంధం, నాభిశిల, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ఆవరణలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, జలాభిషేకం, పూర్ణాహుతి తీర్థప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 18 వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు రాములు గౌడ్, సత్యంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి దైవకార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

శంషాబాద్ : శంషాబాద్‌లోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో పాఠశాలకు వచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. టీచర్లు తదితరులు ఉన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

కడ్తాల్ : పండుగలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నుంచి 19వరకు నిర్వహించే గ్రామ దేవతల బోనాల విజయవంతంపై శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. పోచమ్మ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్, సభ్యులకు బోనాల నిర్వాహణకు శ్రీనివాస్ రెడ్డి రూ.50 వేల విరాళం అందజేశారు. కమిటీ సభ్యులు, నాయకులు మల్లేశ్‌గౌడ్, రాంచందర్ నాయక్, రాములు, బీచ్యానాయక్, కార్తీక్, రాజేశ్, రవి, కిరణ్, శ్రీను, శ్రీకాంత్, మహేశ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతులు రక్తదానం చేయాలి

మంచాల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతులు రక్తదానం చేయాలని, ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలు కావాలని వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి యువతీయువకులకు సూచించారు. మంచాల మండలం జాపాలలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. 80 మంది వరకు యువకులు రక్తదానం చేశారు. వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తమ సంస్థ తరఫున సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామన్నారు. వివిధ పార్టీల నాయకులు రవూఫ్, మల్లప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రకాంత్, పరమేష్, భాస్కర్, ఆదిల్, రజాక్‌పాష, సంజీవ, తదితరులున్నారు.



జాపాలలో రక్తదానం చేస్తున్న యువకులు

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వారికి ఏ కష్టం వచ్చిన కుటుంబంలో ఒకరిగా ఆదుకుంటుందన్నారు. వాసుదేవ్‌పూర్ మాజీ స ర్పంచ్ నరేందర్‌నాయక్ తండ్రి సక్రునాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం మృత దేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సక్రునాయక్‌మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఆయన అన్నారు. పరామర్శించిన వారిలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ చైర్‌పర్సన్ గీతానర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యానాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ సర్పంచ్ శివాజీ, మాజీ ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్, తదితరులున్నారు. సక్రు నాయక్‌మృతి పట్ల రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్‌లు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో వలస కూలీ మృతి

కేశంపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఆలయ నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై తమిళనాడుకు చెందిన వలస కూలీ మృతి చెందిన సంఘటన కేశంపేట మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో తమిళనాడుకు చెందిన వలస కూలీలు పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు చేస్తున్నారు. ఆలయ నిర్మాణ పనులు చేస్తుండగా గుడిపక్కనే ఉన్న విద్యుత్తీగలు తమిళనాడులోని మైలదుత్తురై మండలం, వంగూర్ గ్రామానికి చెందిన విజయ్ బాలన్(42)కు తగిలాయి. దాంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. అక్కడున్నవారు కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ ఆయనను పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై ఫిర్యాదు అందలేదని కేశంపేట సీఐ నరహరి తెలిపారు.

చికిత్స పొందుతూ మరొకరు..

ఆదిభట్ల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ రవికుమార్ కథనం మేరకు.. బాలాపూర్ మండలం, నాదర్‌గుల్ సమీపంలో ఉన్న మాతృదేవోభవ అనాథాశ్రమంలో ఉంటున్న కన్నప్ప స్వామి(66) కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. అది కాస్త తీవ్రతరం కావడంతో ఆశ్రమ సభ్యులు కన్నప్ప స్వామిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈక్రమంలో చికిత్స పొందుతూ కన్నప్ప స్వామి శుక్రవారం మృతిచెందారు. ఆశ్రమ సభ్యులు యాదయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడిగా కొంతం జంగారెడ్డి



కందుకూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని దెబ్బడగూడ గ్రామ వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడిగా కొంతం జంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మాజీ అధ్యక్షుడు కె.సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జాతీయజెండాను ఎగురవేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం మాజీ అధ్యక్షుడు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిట్ట రాజేందర్‌రెడ్డి, సభ్యులున్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

మాడ్గుల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సంపల్లికి చెందిన పోలె మొగులయ్య ఇటీవల మృతిచెందారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ విషయం తెలుసుకొని అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి శుక్రవారం రూ.3వేలు, 50కేజీల బియ్యం అందజేసినట్లు మాజీ సర్పంచ్ హనుమానాయక్ తెలిపారు. పోలె లక్ష్మయ్య, ప్రశాంత్, అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

చదువులో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్

షాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువులో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్‌చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. హైతాబాద్ ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ బహుమతి సమతకు రూ.10 వేలు, ద్వితీయ బహుమతి అక్షితకు రూ.5వేల నగదు అందజేశారు. గ్రామస్తులు ఖాజామియాపటేల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాములు, పాషా, గౌస్, బురాన్, మల్లేష్‌యాదవ్, మహేందర్, పాల్గొన్నారు. చందన్‌వెళ్లిలో మాజీ సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

ఆమనగల్లు : మండల పరిధిలోని గౌరారం ప్రాథమిక పాఠశాలకు శెట్టిపల్లికి చెందిన బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ యూకే నాయకుడు కోట్ల సాయిబాబా చేయూతనందించారు. మూతబడిన గ్రామ పాఠశాలను ఇటీవల పునరుద్ధరించారు. పాఠశాలలో విద్యార్థుల వసతుల కల్పనకు తోడ్పాటునందించాలని స్థానికుల విన్నపం మేరకు సాయిబాబా రూ.10వేల విరాళం ప్రకటించారు. స్థానిక నాయకుడు వెంకటాపురం శివ ద్వారా హెచ్ఎం శ్రీనివాసాచారికి అందజేశారు.

వసతుల కల్పనకు ముందుకు రావాలి

కందుకూరు : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కోరారు. మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ అనేగౌని దేవిపాండుగౌడ్ అత్తగారు పార్వతమ్మ జ్ఞాపకార్థం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్మించిన షెడ్డుతో పాటు అదే గ్రామానికి చెందిన పాపగళ్ళ రవీందర్ నిర్మించిన స్టేజీ నిర్మాణం, ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి చొరవతో ఎన్నారైల సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్‌వోఆర్ వాటర్ ప్లాంట్‌ను మరికొందరు 4 బీరువాలు, రూ.20వేల నగదుతో గ్రంథాలయ పుస్తకాలు ఇవ్వడంతో శుక్రవారం ప్రారంభించారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

కేశంపేట : కొత్తపేట మాజీ ఎంపీటీసీ మల్లేష్‌యాదవ్ ఉదారత చాటుకున్నాడు. కొత్తపేట జడ్పీహెచ్ఎస్‌కు శుక్రవారం మైక్‌సెట్ బహూకరించారు. రూ.35వేలు ఖర్చుచేసి మైక్‌సెట్ సమకూర్చి ఉపాధ్యాయులకు అందించారు. మాజీ ఎంపీటీసీని ఉపాధ్యాయులు సన్మానించారు. ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కమ్మికర్ నవీన్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నర్సింహయాదవ్, పాలాది శ్రీనివాస్, జమాల్‌ఖాన్, గణేష్ గౌడ్, కృష్ణ, మామిడి యాదయ్య, దశరథ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్ : అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రామ్‌ప్రసాద్ తదితరులు

అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

మొయినాబాద్ : మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారంలో రోటరీ భాగ్యనగర్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గవర్నర్ రామ్‌ప్రసాద్, అధ్యక్షుడు వేముల ఆదినారాయణ, కార్యదర్శి చంద్రశేఖర్‌లు శంకుస్థాపన చేశారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు రూ.5లక్షల విలువైన 15 కంప్యూటర్లు ఇప్పించనున్నట్లు ప్రకటించారు. వెంటనే కంప్యూటర్లు తెప్పించనున్నట్లు రామ్‌ప్రసాద్ తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు ఓంరెడ్డి, కృష్ణ, వీరారెడ్డి, సుదీంద్ర, ప్రతాప్‌రెడ్డి, ఎల్లేష్‌గౌడ్, తదితరులున్నారు.